క్లుప్తంగా

చేపపిల్లల పంపిణీ



మరిపెడ: మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఫిషరీస్ జిల్లా అధికారి అల్లు నాగమణి అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకారులకు చేప పిల్లలను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం బీప్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, ధనుంజయ్, వెంకన్న, అశోక్, అంజనేయులు, ఉపేందర్, కౌన్సిలర్ భిక్షం పాల్గొన్నారు.

మంత్రికి వినతి

కురవి: సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌కు ప్రహరీ నిర్మించే విధంగా సహకరించాలని మంత్రి సత్యవతిరాథోడ్‌కు పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు బానోత్ విష్ణునాయక్, తేజావత్ ప్రసాద్ నాయక్, బానోత్ దేవేందర్‌నాయక్, వీరబాబు, ఇస్లావత్ కిరణ్ గురువారం వినతిపత్రం అందజేశారు.

బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శిగా అఖిల్



మరిపెడ రూరల్: బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శిగా మండలంలోని గాలివారిగూడెం గ్రామానికి చెందిన ఏడెల్లి అఖిల్‌ను నియమించినట్లు పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఐనాల పరశురాములు తెలిపారు.

పొలాల అమావాస్య పూజలు



మహబూబాబాద్ రూరల్: శ్రావణ మాసంలో వచ్చే అమావాస్యను పొలాల అమావాస్యగా పిలవటం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా భక్తులు గురువారం జిల్లా కేంద్రంలోని పాత, కొత్త బజారుల్లో గల ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో, మానసాదేవి (నాగులమ్మ తల్లి) దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ ఇంటి వద్ద మొక్కుతో నైవేద్యాలు వండి తీసుకువచ్చి అమ్మవార్లకు సమర్పించి అందరిని అనుగ్రహించాలని వేడుకున్నారు.

బోనాల సందడి



కురవి: మండల కేంద్రంతోపాటు తిర్మలాపురం గ్రామాల్లో గురువారం బోనాలతో సందడి నెలకొంది. రెండు గ్రామాల్లో అమవాస్యను పురస్కరించుకుని ముత్యాలమ్మలకు బోనాలను సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు.

సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

మరిపెడ రూరల్: సాయుధ పోరాట వారసత్వాన్ని కాపాడుకుంటూ వారు ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కొండ ఉప్పలయ్య అన్నారు. మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దేవయ్య, రాజన్న, మురళి, వెంకన్న పాల్గొన్నారు.

'సీతక్కను విమర్శించే అర్హత లేదు'



కొత్తగూడ: సీతక్కను విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని ఎంపీపీ బానోతు విజయ అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆమె మాట్లాడారు. మండలంలో మంజూరైన అభివృద్ధి పనులు జరిగితే సీతక్కకు పేరు వస్తుందని అధికార పార్టీ నాయకులే ఫారెస్ట్ అధికారులను ఉసిగొల్పి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు పుష్పలత, నాయకులు నారాయణరెడ్డి, సారయ్య, వెంకన్న, శ్రీనివాస్, రూప్‌సింగ్, మొగిలి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గూడూరు శాఖ వారి సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ బన్సీలాల్ అన్నారు. మండలంలోని కొల్లాపురంలో గురువారం సర్పంచ్ సుధాకర్‌రావు అధ్యక్షతన యూనియన్ బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కవితావెంకన్న, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

హిందీ భాషా దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అధ్యాపకురాలు డాక్టర్ మమత ఆధ్వర్యంలో జాతీయ హిందీ భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డి.రాజు మాట్లాడుతూ.. హిందీ జాతీయ భాషని, భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు దోహదపడిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు యుగంధర్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, రత్నమాల, బొంద్యాలు, మల్లేశం, రాజేందర్, సుజిత్ రెడ్డి, నరహరి పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: స్వాతంత్ర్య ఉద్యమంలో అఖండ భారత దేశాన్ని ఒకతాటిపై నడిపిన భాష హిందీ అని మాధవాపురం జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సంకా బద్రినారాయణ అన్నారు. మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు దుర్గయ్య, ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, ప్రవీణ్ కుమార్, రాజేందర్ పాల్గొన్నారు.

కేసముద్రం: హిందీ భాషా దినోత్సవాన్ని కేసముద్రం విలేజ్‌లో గల శ్రీవివేకవర్ధిని హైస్కూల్, అన్నారం గ్రామంలోని యుపీఎస్, ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ వివేకవర్ధినీ హై స్కూల్ కరస్పాండెంట్ చిర్రయాకాంతంగౌడ్, ప్రిన్సిపాల్ విజయలలిత, హెచ్ఎం శ్రీధర్, హిందీ ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్, మాధవి, సుజాత, విమలాదేవి పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజు



మహబూబాబాద్ రూరల్: వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



మరిపెడలో హిందీ ఉపాధ్యాయులకు సన్మానం



కురవి: హిందీ పండిట్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజుతండా సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో గురువారం హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హిందీ భాషలో పట్టు సాధించాలని హెచ్ఎం సరిత కోరారు.

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజ్) గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో హిందీ ఉపాధ్యాయుడు లక్ష్మాను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం పూజారి లక్ష్మయ్య, లలిత, యాదగిరి, నరేందర్, జబ్బారుల్లాబేగ్, రమ, భిక్షపతి పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలోని పలు పాఠశాలలతోపాటు జూనియర్ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ ప్రిన్సిపాల్ కోటేష్, హెచ్ఎం గోపాల్‌రెడ్డి, హిందీ ఉపాధ్యాయులు భావ్‌సింగ్, ఉప్పలయ్య, శ్రీనివాసాచారి, వెంకన్న పాల్గొన్నారు.

మరిపెడ: మరిపెడ సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హిందీ ఉపాధ్యాయులు ప్రేమ్‌సాగర్, సఫీయా బేగం, ఉమాదేవీలను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీశైలం, రామ్మోహన్, విజయలక్ష్మీ, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ఇందిరా, ఫిరోజ్‌ఖాన్, నగేష్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కురవి: ఎంపికైన విద్యార్థులు



డోర్నకల్: షీల్డులు అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

కురవి: జిల్లాస్థాయి పోటీలకు మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికై నట్లు హెచ్ఎం వెంకన్న, హెచ్‌డబ్ల్యూఓ పద్మ గురువారం తెలిపారు. అండర్-17 కబడ్డీలో బి.నందిని, 14 ఏళ్ల విభాగంలో నవ్య, శ్రీవల్లి, ఖో-ఖోలో బి.హారిక ఎంపికైనట్లు వారు వివరించారు. ఎంపికైన బాలికలకు పాఠశాలలో సత్కరించారు. కార్యక్రమంలో పీడీ అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు భద్రు, రవి, మంగీలాల్, రమేష్, ధర్మ, కరంచంద్, గోవర్ధన్, శ్రీను, నాగమణి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గార్ల: క్రీడలతో విద్యార్థుల్లో శారీరక మానసికోల్లాసంతోపాటు, దేహదారుఢ్యం పెంపొందుతుందని ఎంపీపీ శివాజీచౌహాన్ అన్నారు. గురువారం గార్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, కోఆప్షన్ ఎండి ఖదీర్, హెచ్ఎంలు వెంకటేశ్వర్లు, పుష్పకుమారి, కోటేశ్వరి, ఉపాధ్యాయులు శివ, రామచంద్రు, భోజ్యానాయక్ పాల్గొన్నారు.

ముగిసిన జోనల్ క్రీడలు

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన జోనల్‌స్థాయి క్రీడలు గురువారం ముగిశాయి. జోనల్‌స్థాయి క్రీడల విజేతలకు మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, పీఆర్‌టీయూ మండల అధ్యక్షువెంపటి సీతారాములు, క్రీడల కన్వీనర్ శ్యాంబాబు షీల్డులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

కేసు నమోదు

గార్ల: గార్ల మండలం అంజనాపురం గ్రామానికి చెందిన బానోత్ హేమ 10లీటర్ల కాపుసారాను ముల్కనూరు వైపు తీసుకెళ్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న గురువారం తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

కురవి: పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కాంపల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం కె.లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం సీరోలు మండలం కాంపల్లి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో యంగ్‌ఎర్త్ లీడర్స్ అనే కార్యక్రమంలో భాగంగా పర్యావరణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సైంటిస్టులు సాయిరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి కోఆర్డినేటర్ వెంకటేశ్, ఉపాధ్యాయులు బిక్షం, శంకర్, శాంతకుమారి, శ్రీలక్ష్మీ, వజ్రకుమారి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థును ఇబ్బందులు పెడుతున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆర్సీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బోడరమేష్ నాయక్ మాట్లాడుతూ.. స్కూల్‌లో విద్యార్థులను ఇబ్బందులు గురి చేయడం వలన విద్యార్థులు చెప్పా చేయకుండా పారిపోతున్నారన్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌ను, ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేని ఎడల జిల్లా వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు ధరావత్ హోతిరాం నాయక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వానిదే కీలకపాత్ర

నెల్లికుదురు: పల్లె గ్రామాల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నరేంద్ర మోదీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తు కీలకపాత్ర పోషిస్తున్నారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మండలంలోని ఎర్రబెల్లిగూడెం, రామానుజపురం, కాచికల్ గ్రామాలల్లో గురువారం నిర్వహించిన పల్లెపల్లెకు బీజేపీ, గడపగడపకు హుస్సేన్ నాయక్ ఆశీర్వాద యాత్రకు ప్రజలు హుస్సేన్ నాయక్‌తో కలిసి నిడిచారు. అనంతరం 25కుటుంబాలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందు రాజు, నాయకులు గుగులోతు మధన్, నేరేడ్డి సుధాకర్, రాంబాబు, సందీప్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న హుస్సేన్‌నాయక్

మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాయకులు



కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

తొర్రూరు: తొర్రూరు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు మున్సిపాలిటీ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ప్రగతిభవనంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కేటీఆర్‌ను తొర్రూరు మున్సిపాలిటీ పాలక వర్గంతోపాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త బొమ్మనబోయిన రాజేందర్‌తోపాటు మరికొంత మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమితి సభ్యుడు రామసహాయం కిశోర్‌రెడ్డి, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌రావు, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రావు, గజానంద్, శంకర్, మణిరాజ్, జైసింగ్, రవి, జంపా, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

కేసముద్రం: విద్యుత్‌షాక్‌కు గురై ఎద్దు మృతిచెందిన సంఘటన ఇనుగుర్తి మండలంలోని తారాసింగ్‌తండాజీపీలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన జాటోత్ జబ్బర్‌లాల్ అనే రైతు తనకున్న కాడెడ్లను మేత కోసం వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో బావివద్ద విద్యుత్ మోటార్ వైపునకు వెళ్లిన ఎద్దు, ఫెయిల్ అయిన విద్యుత్ తీగ తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. కళ్ల ముందే ఎద్దు మృతిచెందడంతో బాధిత రైతు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఉద్యోగుల దీక్షకు సీతక్క సంఘీభావం

మహబూబాబాద్: సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సీతక్క సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస పే స్కేలు అమలు చేయాలన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10లక్షలు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ జాక్ నాయకులు వీరన్న, రవి, ఖాదర్, బిక్షపతి, గణేష్, మంజుల , స్వరూప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

వారోత్సవాలను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న విజయసారధి

నెహ్రూసెంటర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాయుధ పోరాటానికి బీజేపీకి సంబంధం లేదన్నారు. ఈనెల 17వ తేదీన హైదరాబాద్‌లో జరిగే వారోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మీ, వీరవెల్లి రవి, శ్రావణ్, కేదాసు రమేష్, వంకాయలపాటి చిరంజీవి, మహమూద్ పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ సెమినార్ పోటీలు

కొత్తగూడ: మండల స్థాయి సైన్స్ సెమినార్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక క్రీడాపాఠశాలలో బహుమతులు అందజేశారు. సైన్స్ సెమినార్‌లో భాగంగా తృణధాన్యాలు ప్రాధాన్యత అనే అంశంపై పలు పాఠశాలల విద్యార్థులు పోటీపడ్డారు. ఎదుళ్లపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని వర్షితకు ప్రథమ, కొత్తగూడ ఈఎంఆర్ఎస్ విద్యార్థి ప్రణయ్‌సాయి, పొగుళ్లపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఉదయ్‌లు ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈనెల 16న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌కు వర్షిత ఎంపిక అయినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం దేవదాసు, ఎంఎన్ఓ లక్ష్మీనారాయణ, నిర్వాహకులు సుమన్, వీరస్వామి పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్‌లో జాతీయ సైన్స్ సెమినార్ నిర్వహించారు. మండలంలోని మర్రిమిట్ట శివారు ఎస్‌హెచ్ పక్కన గల మహాత్మాజ్యోతిబా పూలే పాఠశాలకు చెందిన స్నేహ జిల్లాస్థాయికి ఎంపికైంది.



కొత్తగూడ: విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

కేసముద్రం: కేసముద్రం విలేజ్ జెడ్పీఎస్ఎస్‌లో ప్రథమ బహుమతి అఖిల్ కేసముద్రంవిలేజ్ జెడ్పీఎస్ఎస్, ద్వితీయ ఎస్.స్వాతి, తృతీయ యోగేష్ కల్వల మోడల్‌స్కూల్ బహుమతులు సాధించినట్లు హెచ్ఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.

'అధ్యక్షులమని ప్రకటించుకోవడం సరికాదు'

బయ్యారం: కొత్త కమిటీల నియామకం కాకముందే, పాత అధ్యక్షులు తామే అధ్యక్షులమని ప్రకటించుకోవటం సరైంది కాదని పార్టీ ఎస్టీ విభాగం జిల్లా నాయకులు బాణోత్ రామునాయక్, ఎంపీటీసీ మోహన్‌జీ, మండల అధ్యక్షురాలు నిర్మలారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడారు. డీసీసీ అధ్యక్షుల అభిప్రాయసేకరణ చేసిన వ్యక్తులలో నుంచి మండల అధ్యక్షుడిని ఎంపిక చేసి ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షుడు సంపత్, సర్పంచులు భాస్కర్, నీలమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సన్మానం

మరిపెడ రూరల్: మండలంలోని బీచ్‌రాజ్‌పల్లి గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023లో భాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపికైంది. ఇందుకు గ్రామాభివృద్ధికి సహకరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌ను సర్పంచ్ నాతి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు.

సెప్టెంబర్ 17 విద్రోహదినమే

నెహ్రూసెంటర్: సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రాంత ప్రజలకు విద్రోహదినమేనని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న గురువారం అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను సెప్టెంబర్ 17న కోల్పోయారని తెలిపారు.

జూనియర్ లెక్చరర్లకు బదిలీలు చేపట్టాలి

గార్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లకు ప్రభుత్వం వెంటనే బదిలీలు చేపట్టాలని లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ గోవిందరావుకు ఆయన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లెక్చరర్లు సోమన్న, సత్యనారాయణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండపాలకు అనుమతి తీసుకోవాలి

గూడూరు: వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు గ్రామాలలో నెలకొల్పే గణపతి మండపాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని ఎస్సై బి.రాణాప్రతాప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

12రకాల వస్తువులు అందించాలి

గార్ల: రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు 12 రకాల నిత్యావసర వస్తువులు ఇవ్వాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడారు.

దీక్షకు సంఘీభావం

నర్సింహులపేట: మండల అభివృద్ధి కోసం 14 అంశాల డిమాండ్‌తో కేవీపీఎస్ అధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షకు గురువారం కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, రమేష్, బిక్షం , సతీష్, శ్రీకాంత్ సంఘీభావం తెలిపారు.

బాలల హక్కులపై అవగాహన

చిన్నగూడూరు: బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ ట్రస్ట్ కౌన్సిలర్ సుమలత అన్నారు. గురువారం మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షేర్ సేవా సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలు, వేధింపుల గురించి విద్యార్థులకు వివరించారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను అయ్యగారిపల్లి, పడమటిగూడెం యాదవ సంఘం నాయకులు గురువారం వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకన్న, అశోక్, నరేష్ ఉన్నారు.

జాతీయ మహాసభలకు ఎంపిక

గార్ల/కురవి: ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో జరుగనున్న నాల్గో జాతీయ మహాసభలకు ప్రతినిధిగా టీజేఎస్ గార్ల మండల కార్యదర్శి బి.హరినాయక్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ కిషన్‌నాయక్‌ను ఎన్నుకున్నట్లు సంఘం జాతీయ కమిటీ గురువారం ప్రకటించింది.

నివాళి

గార్ల: ఐదు దశాబ్దాలు విప్లవోద్యమానికి అండ దండలందించిన పాక రాములమ్మ(78) గురువారం పెద్దకిష్టాపురం గ్రామంలో మృతిచెందారు. నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌డీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు సీతారామయ్య, సక్రు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ల పంపిణీ

కురవి: మండలంలోని బలపాల శివారు లింగ్యాతండా గ్రామంలో ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్లను సర్పంచ్ గుగులోత రాంలాల్‌నాయక్ గురువారం పంపిణీ చేశారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని అయోధ్య, శనిగపురం గ్రామాలనుంచి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన 50కుటుంబాలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి వీరేందర్, నాయకులు వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు సీజ్



బయ్యారం: నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఉద్దేశమని గార్ల-బయ్యారం సీఐ బాబురావు అన్నారు. మండలంలోని జగ్నాతండాలో గురువారం పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సరైన వాహనపత్రాలు లేని 15 మోటార్ సైకిళ్లను సీజ్ చేసి, 350 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. ఎస్సైలు ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.


కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

గూడూరు: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నూనావత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం కొల్లాపురం, బొద్దుగొండ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. కొల్లాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కారం లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు పాడుగు వీరభద్రం, ప్రధాన కార్యదర్శి సోమయ్య, బొద్దుగొండ గ్రామ అధ్యక్షుడిగా బండ కృష్ణ, ఉపాధ్యక్షుడు ఈర్య, ప్రధాన కార్యదర్శి వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి


నెల్లికుదురు: విద్యుత్ తీగల చేపల వేటలో షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో గొర్రె రామ్మూర్తి (35) గ్రామానికి చెందిన కొందమందితో కలిసి పెద్దచెరువు శివారు పక్కీరు వాగులో విద్యుత్ తీగలతో చేపలు పట్టేందుకు వెళ్లారు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు రామ్మూర్తి విద్యుత్ షాక్ గురై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



గూడూరు బస్టాండ్ సెంటర్‌లో అంగన్‌వాడీల మానవహారం

సాక్షి నెట్‌వర్క్: అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. గురువారం అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఐసీడీఎస్ సీడీపీఓలకు వినతిపత్రాలు అందజేశారు.



మహబూబాబాద్: సీడీపీఓ డెబోరాకు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు